
22వ మార్చి, 2020
వైరస్ గురించి విన్నావా?
మొత్తం బస్తీని వాళ్లు ముయ్యించేస్తారా?
లాల్గఢ్ నివాసియైన ఫూలోబాయి ఓ 43 ఏళ్ల వయసు గోండీ, కూరగాయల వ్యాపారి.
లాక్డౌన్ టి.వి.లో ప్రకటించగానే బస్తీ నిండా గందరగోళం.
ఫూలో, లాక్డౌన్లో మన ఆదాయం, ఖర్చులు, తిండి, చూస్కునేది ఎలా?
ఫూలోబాయి తన నగదును పరిశీలించి--
మన దగ్గర 4000 ఉన్నాయి కానీ రేషన్లు ఐపోవచ్చాయి. కూరగాయలను వాళ్లు అమ్మనిస్తారు, కదా?
ఫూలో, నువ్వు కూరగాయలు అమ్మచ్చు. కానీ నా టైలర్ షాప్ పరిస్థితి ఏంటి?
నేనూ సాయిబూ పని చేయలేకపోతే మా బ్రతుకుతీరు ఏమవ్వాలి, అక్క
సాయిబు ఫూలోబాయికి పెనిమిటి. పక్కనుండే ఫ్లాట్స్క చెత్త సంగ్రాహకుడు.


23వ మార్చి
ఫూలో, ఈరోజు బస్సులు ఉండవు, నా సైకిల్ మీద వెళ్ళు.
అమ్మని మార్కెట్కు నేను తీసెక్కెళ్తాను
సంజయ్, ఫూలోబాయి వాళ్ళ అబ్బాయి. వయసు 14.
FASH
STORE
అమ్మ, త్వరగా పదా. రోడ్ కి అటు వైపు నుండి పోలీస్ సైరెన్లు వినపడుతున్నాయి
రోడ్లను ఎప్పుడూ ఇంత ఖాళీగా చూడలేదే
వేరే దుకాణాలు తెరిచున్నాయి. గుడి, మస్జిదులు కూడా.
పెద్ద దుకాణాలే మూసివున్నాయి
మార్కెట్లో తన సహచరులు కూడా దుకాణాలు పెట్టడం చూసి ఫూలోబాయి ఊపిరి తీస్కుంది.
ఫూలోబాయి పోలీసులని మార్కెట్కు వచ్చి మస్జిదు బయట ఆగినట్టు గమనించింది. ఈలోగ, గుడిలో హారతి మొదలయ్యింది.




మస్జిద్ నుండి బయటికొస్తున్న 11 మందిని కొట్టి అరెస్ట్ చేయడం ఫూలోబాయి చూసింది.
STORE
దేవునికి మొక్కి ప్రసాదం తీసుకుని మరీ పూజారితో గుడి ముయ్యించేయమన్న కానిస్టేబుల్ రామ్ మిశ్రా ని ఫూలోబాయి చూసింది.
గుడిలో ఎవ్వరినీ అరెస్ట్ చెయ్యలేదేమి!
అమ్మ, గుడికి వెళ్ళడం తప్పేం కాదు. అంతే కాక మస్జిదులో ఇంకా ఎక్కువ మంది ఉండెను కదా.
అరెస్ట్ అయిన ఆ ముసల్మానులు పోలీస్తో వదిలేయమని అడగగా పోలీసులు లాక్డౌన్ని అతిక్రమించినందుకు వాళ్లపై మండిపడ్డారు.


మాంసం మరియు ఇతర దుకాణాలను మూయించడానికి ఇంకొంత పోలీస్ బలగం మార్కెట్లోకి దిగింది.
బోలెడుమందిని ముందరే అరెస్ట్ చేసేశాం.
ఇప్పుడే ఖాళీ చేయకపోతే బెత్తాలతో కొట్టి మరీ లాక్ అప్.
ఫూలోబాయి, సంజయ్ గబగబా దుకాణాన్ని సర్దేయగా పోలీసులు మాంసం కొట్టు అక్రంపై దాడి చేశారు.
నన్నెందుకు అరెస్ట్ చేస్తున్నారయ్యా?
మాంసం చట్టబద్ధంగా ఓ నిత్యవసరం
కలెక్టర్ అన్నారు, నిత్యావసరాలు హోమ్ డెలివరీ మాత్రమే అని
నేనెలానని ఇవ్వగలనయ్యా హోమ్ డెలివరీ?!
సారు, సరుకుని ఇడిసేయండి అయ్య.
మేము వెళిపోతాం
ఓ కానిస్టేబుల్ ఫూలోబాయి కూరగాయలని చల్లాచెదురు చేయసాగాడు.


నిన్ను అరెస్ట్ చేస్తున్నాం! లాక్డౌన్ అతిక్రమణకు నీదేం కారణం?
దయచేసి వాడిని ఒదిలేయండి అయ్య, మేము వెళ్తున్నాము.
నోరు ముయి, నిన్ను వార్నింగ్తో వదిలేస్తున్నా
మీరెవ్వరూ నియమాలు పాటించరే!
వైరస్ ఉన్నప్పటికి మీ రక్షణ కోసం పని చేయ్యాల మేము!
ఏం రక్షణ?! పోలీస్ అరాచకాలనుండి ఎవరంట రక్షించేది?
టెంట్ షాప్ ఓనర్ అయిన ఉమాకాంత్ ని మాత్రం వార్నింగ్తో ఒదిలేశారు అని ఫూలోబాయి గమనించింది.
నువ్వు అమ్మేది ఎలా అంట నిత్యావసరం?


నిన్ను వార్నింగ్తో వదిలేస్తున్నాము. ఈ నోటీస్ స్లిప్ తీస్కో.
అదృష్టం, అంతే.
మైన్ రోడ్ పై పోలీసులు ఎలా చెకింగ్ చేస్తున్నారో ఫూలోబాయి చూడగా పోలీసులు కొంతమందిని ఆపుతున్నారు, కొంతమందిని వెళ్ళనిస్తున్నారు.
పోలీసులు ఈ నిర్ణయాలను దేనిబట్టి తీసుకుంటున్నారని?
STORE
అరెస్ట్ అయిన అందరితోనూ పోలీసులు వెళ్ళిపోయారు.
సంజయ్ ని ఎటు తీస్కెళ్తున్నారు? అసలు ఈ నోటీసు అర్థం ఏంటి?
సంజయ్ కోసం ఫూలోబాయి దగ్గరున్న పోలీస్ స్టేషన్కు నడిచెళ్ళింది.
పోలీసులు నా కూరగాయలన్నిటినీ ధ్వంసం చేశారు. ఈ 4000తో సంజయ్ ని విడిపించేదెలా?


ఓ చెక్పాయింట్ వద్ద పోలీసులు ఫూలోబాయి ని ఆపారు.
సారు, నేను మా అమ్మానాన్నల కోసం మందులు కొనాలి, దయచేసి ఒదలండి సారు.
సర్ జీ, మా ఆయన నన్ను రోజూ కొడతాడు, నేను పక్క జిల్లాలో పుట్టింటికి వెళ్ళకపోతే లాక్డౌన్లో బ్రతకలేని పరిస్థితి
పోలీసులు మందులు కొనాలనుకున్న అతనికి, భర్తయిల్లు ఒదిలొచ్చిన ఆమెకి చెరో నోటీసు ఇచ్చారు.
మాస్కులు ఏస్కోకుండా బలాదూరులేంటిరా?
మేము లాక్డౌన్ పరిస్థితులు చూడాలని అనుకున్నాము.
పోలీసులు ముగ్గురికీ నోటీసులిచ్చారు.
ఓ హొండా కార్ను వెళ్ళనివ్వడం ఫూలోబాయి గమనించింది.
కార్ ని పోనీ, సరుకులు కొనడానికి వచ్చారు!
పనవ్వగానే తిన్నగా ఇంటికే, అటుయిటు తిరగకండి!


పోలీసులు ఫూలోబాయిని విచారించగా ఆమె తన నోటీసును చూపించింది.
మా అబ్బాయిని అరెస్ట్ చేశారు. దయచేసి నన్ను పోలీస్ స్టేషన్కు వెళ్ళనివ్వండి.
నోటీసులున్న ప్రతీ ఒక్కరి చేత పోలీసులు గుంజీళ్లు తీయించారు.
ఎవ్వరి దగ్గర లాక్డౌన్ అతిక్రమణకు సరిపోయే కారణాలు లేవు. ఇంట్లోనే ఉండండి.
ఫూలోబాయి ఎలాగో అలా పోలీస్ స్టేషన్ చేరుకుంది.
పో అవతలకి! నీ కొడుకు ఇక్కడ లేడు, లాక్డౌన్ జరుగుతోంది, ఇంటికెళ్ళు!
స్టేషన్ బయట, కొంతమంది కానిస్టేబుళ్లు చేతి శుభ్రత మీద డాన్స్ వీడియోల షూటింగ్.
ఇంకో టేక్, లాస్ట్లో బ్లర్ వచ్చింది.


నిరాశగా ఆందోళనగా ఫూలోబాయి ఇంటికి తిరిగొచ్చింది.
సంజయ్ ఎక్కడ?
అరెస్ట్ చేశారు.
పోలీసులు బస్తీలో కూడా చాలా మందిని అరెస్ట్ చేశారు.


పోలీసులు బస్తీలో పార్ధీ ఇళ్లను టార్గెట్ చేసి మహువ కోసం వాళ్ల ఇళ్లను రేయ్డ్ చేశారని ఫూలోబాయికి సాయిబు చెప్పాడు. పార్ధీ వాళ్లు వంశపారంపర్యంగా చేసి అమ్మే మద్యాన్ని మహువ అంటారు.
సారు, రెండు నెలలయ్యాయి నేను మందు అమ్మడం మానేసి!


పేకాట ఆడేవారిని కూడా జూదనియమాల క్రమంగా పోలీసులు అరెస్ట్ చేశారు.
ఇంటి బయిటికి ఎవరన్నా అడుగు పెట్టాలంటా, బస్తీని లోపలకి తోస్తా!


ఏడవకే ఫూలో, సంజయ్ ఓ గోండీ కదా? మనవాళ్లతో ఇది ఎప్పుడూ జరిగే విషయమే. ఊరికేనే నన్ను కూడా అరెస్ట్ చేశారు, కానీ బానే ఉన్నాగా. వాడిక్కూడా ఏం కాదు.


ఆదివాసుల బ్రతుకులు ఇంక ఇంతేనా? పోలీసులు మనతోనే ఇలా ఎందుకు ఆడుకునేది? నా కొడుకుని ఎలా అంటా విడిపించేది?
లాక్డౌన్ అతిక్రమణకు సరిపోయే కారణాలు ఎట్టివంటా, పోలీసుల ప్రకారం?! మా కుటుంబాలకి తిండి పెట్టాలయ్య, పనిచేయ్యద్దా?
20వ మే
ఆక్రం రాలేదా?
జైల్ లో ఉన్నాడేమో, ఫూలోబాయి కొడుకుతో పాటు.
లాక్డౌన్ ముగిశాక ఫూలోబాయి మార్కెట్కు తిరిగొచ్చింది.
రేపు మన కుటుంబాలు కడుపునిండా తినేట్టంత అమ్మాలి ఈరోజు
ఫూలోబాయి తన నోటీసు స్లిప్పు ఇంకా పట్టుకునుంది, అది ఏంటో తనకింకా తెలీదు.